క్లుప్తంగా

ఉత్తమ సేవలకు ప్రశంస

జంగారెడ్డిగూడెం: రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఆర్డీఓ కె.అద్దయ్య చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. వీరిలో ఆర్డీఓ కార్యాలయం సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు కె.వెంకటేశ్వరరావు, సీహెచ్ రమ్యసుధ, ఈ–డివిజనల్ మేనేజర్ జె.ప్రమోద్, సీసీ ఎం.చరణ్, ఆఫీస్ సబార్డినేట్ బి.అరవాలరాజు, కొయ్యలగూడెం తహసీల్దార్ పి.నాగమణి, ఆర్ఐ టి.మణిదివ్య, బయ్యనగూడెం వీఆర్ఓ డీవీఆర్ కుమార్, పరింపూడి విలేజ్ సర్వేయర్ పి.సాయి రాజేంద్ర, పి.నారాయణపురం వీఆర్ఓ మేడిపల్లి ముత్యం, కామవరపుకోట నుంచి సీనియర్ అసిస్టెంట్ కేవీ సారధి, సాగిపాడు వీఆర్ఓ కె.వెంకన్నబాబు, పట్టిసీమ వీఆర్ఓ ఎం.వెంకటేశ్వరరావు, వేలేరుపాడు తహసీల్దార్ జి.ఎలీషా, వీఆర్ఓ సోదెం వెంకటేశ్వరరావు, జంగారెడ్డిగూడెం డిప్యూటీ తహసీల్దార్ (రీసర్వే) కె.రమేష్, తాడువాయి వీఆర్ఓ ఎస్కే బాజ్జి, వేగవరం విలేజ్ సర్వేయర్ డి.హర్షబాబు, జంగారెడ్డిగూడెం వీఆర్ఓ ఎం.సురేష్, ద్వారకాతిరుమల తహసీల్దార్ పి.సతీష్, డిప్యూటీ తహసీల్దార్ (రీసర్వే) పి.కామేశ్వరరావు, పి.కన్నాపురం విలేజ్ సర్వేయర్ ఎస్వీఎస్ కొండలరావు, బుట్టాయగూడెం నుంచి కంప్యూటర్ ఆపరేటర్ టి.షామిలి, వీఆర్ఓ టి.పోంతురాజు, టి.నరసాపురం డిప్యూటీ తహసీల్దార్ జి.ఉదయ్ భాస్కర్, వల్లంపట్ల వీఆర్ఓ ఎస్కే వల్లి ఉన్నారు.

లంచం అడిగితే ఫిర్యాదు చేయండి

ద్వారకాతిరుమల: వ్యవసాయ, కొత్త విద్యుత్ సర్వీసులు పొందేవారు ఎస్టిమేట్ చార్జీలు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో విద్యుత్ కార్యాలయంలో చెల్లించి, వెంటనే రశీదు పొందాలని స్థానిక విద్యుత్ ఏఈ నరసింహస్వామి సూచించారు. లంచం అడిగితే తన సెల్ నెంబర్ 94408 12743కు ఫిర్యాదు చేయాలని కోరారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేస్తాం

ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

బుట్టాయగూడెం: స్వాతంత్య్రం కోసం కృషి చేసిన మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పిలుపునిచ్చారు. బుట్టాయగూడెం మండలం దుద్దుకూరు ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం గణతంత్ర వేడుక నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే బాలరాజు ఎగురవేసి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజనుల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఎం సూర్యతేజ అన్నారు. కేఆర్‌పురం ఐటీడీఏలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థుల నుంచి గౌరవ వందనం స్వీకరించి మాట్లాడారు. ఐటీడీఏ ద్వారా అటవీహక్కుల చట్టంలో ఇప్పటివరకు 2,686 మందికి వ్యక్తిగత ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాలు, 366 మందికి డీకేడి పట్టాలు, 168 మందికి సామాజిక పట్టాలు కూడా పంపిణీ చేశామన్నారు. పీఎం జన్‌మన్ పథకం కింద గిరిజన గ్రామాల్లో 418 మారుమూల గృహాలకు రూ.2 కోట్లతో విద్యుత్ సౌకర్యం కల్పించామని తెలిపారు. ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి పీఓ సూర్యతేజ ప్రశంసాపత్రాలు అందించారు. పలు పాఠశాలల గిరిజన విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

ఆర్డీఓ కార్యాలయంలో..

జంగారెడ్డిగూడెం: ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.అద్దయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. డివిజన్‌లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.భవానీ ప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. చైర్‌పర్సన బత్తిన లక్ష్మి, కౌన్సిలర్‌లు, అధికారులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కె.స్లీవజోజి, కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్ కిషోర్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

ద్వారకాతిరుమల: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈవోపీఆర్డీ ఏవీ సుబ్బారాయన్, రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ పి.సతీష్, శ్రీవారి దేవస్థానం వద్ద ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్సై టి.సుధీర్, శ్రీ వేంకటేశ్వర శ్రీ కృష్ణ దేవరాయ కాపు కల్యాణ మండపం వద్ద వైఎస్సార్ సీపీ నేత, కాపు కల్యాణ మండప ట్రస్ట్ సభ్యుడు పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, గ్రంథాలయం వద్ద గ్రంథాలయ అధికారిణి గుర్రం బంగారుపాప పతాకావిష్కరణ చేశారు. ఎంపీపీ బొండాడ మోహిని, వైఎస్సార్ సీపీ నాయకులు ఉక్కుర్తి వెంకట్రావు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ, అచ్యుత ఏసుబాబు, సర్పంచ్ కుంటం స్వర్ణలత, బొండాడ సాత్యకిరావు, చిలుకూరి చంద్రం, చిలు కూరి నాగ సుబ్రహ్మణ్యం, పుప్పాల మురళి పాల్గొన్నారు.

టి.నరసాపురంలో..

టి.నరసాపురం: తహసీల్దార్, ఎంపీడీఓ, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాలయాల వద్ద అధికారులు జాతీయ పతాకావిష్కరణ చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కామవరపుకోటలో..

కామవరపుకోట: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కె.శ్రీదేవి ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ కె.విజయబాబు ఆధ్వర్యంలో, తడికలపూడి, జీలకర్రగూడెంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. వక్తలు రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు. ఆడమిల్లి సర్పంచ్ కేశవరావు, అధ్యాపకులు ఎం.మల్లేశ్వరరావు, డాక్టర్ జి.శ్రీనివాసరావు, ఎం.రామ్మోహన్, ఎం.ఉషారాణి, కె.ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్ పాల్గొన్నారు.

పోలవరం మండలంలో..

పోలవరం రూరల్: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీఓ జి.శ్రీనులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ బి.సుమతి, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పాదుం పుష్ప గూటాల సొసైటీ వద్ద సుంకర అంజిబాబు, స్టేషన్ వద్ద ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్, సొసైటీ వద్ద అధ్యక్షుడు బందారు అప్పారావు, హైస్కూళ్లలో ఎంఈఓ ఎల్.చూడామణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, సొసైటీ కార్యదర్శి కె.రాంబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాసం నాగమణి, పీడబ్ల్యూడీ కార్యాలయంలో డీఈ రవీంద్ర, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆర్ బేబీ శ్రీలక్ష్మి, కన్నాపురంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. పరింపూడి బాలికల హైస్కూల్లో బాలికలు కవాతు నిర్వహించారు. రాజవరం జెడ్పీ హైస్కూల్లో జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, ఎంపీపీ గంజిమాల రామారావు, బయ్యనగూడెంలో వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, సొసైటీ వద్ద జాతీయ పతాకవిష్కరణ చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఏట చెన్నకేశవులు, డిప్యూటీ తహసీల్దార్ అరుణ్ కుమార్‌లను అభినందించారు.

వేలేరుపాడులో..

వేలేరుపాడు: తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అస్టెంట్ బుజంగరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.మూర్తి, ఎంఈఓ కార్యాలయంలో హైస్కూల్ హెచ్‌ఎం పైదా రామకృష్ణ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై లక్ష్మీనారాయణ, జూనియర్ కళాలలో ప్రిన్సిపాల్ నాగేశ్వరావు, శివకాశీపురం ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం ప్రమీళ, భూదేవిపేట కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం అరుణజ్యోతి జెండా ఎరురవేశారు. జెడ్పీటీసీ గుజ్జా రామలక్ష్మి, వైస్ ఎంపీపీలు కేసగాని వెంకటేశ్వరమ్మ, మేడవరపు నాగశ్రీ, సర్పంచ్ కట్టి ఉదయ్‌కిరణ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కేసగాని శ్రీనివాసగౌడ్, కామినేని వెంకటేశ్వర్లు, ఎస్కే షౌకత్‌హుస్సేన్ పాల్గొన్నారు.

లింగపాలెంలో..

లింగపాలెం : కె.గోకవరం హైస్కూల్‌లో జెడ్పీటీసీ వడ్లాని హరినాథ్‌రాజు మహాత్మాగాంధీ చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్ ఆశీర్వాదం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై పి.చెన్నారావు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద, విద్యా సంస్థల వద్ద పతాకావిష్కరణ చేశారు.

కుక్కునూరులో..

కుక్కునూరు: తహసీల్దార్ కార్యాల యం వద్ద తహసీల్దార్ డీఎల్ ప్రమద్వర, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ పి.శ్రీనివాస్, అమరవరం అటవీశాఖ కార్యాలయం ఎదుట రేంజర్ శ్రీనివాస్, సచివాలయాల వద్ద పంచాయతీ సర్పంచ్‌లు, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగరవేశారు. కలెక్టర్ నుంచి ప్రశంసలు అందుకున్న తహసీల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ నరసింహారావును తోటి ఉద్యోగులు అభినందించారు.

దేశ సార్వభౌమత్వాన్ని రక్షించుకోవాలి

చింతలపూడి : పౌరులంతా సమైక్యంగాఉండి దేశ సార్వభౌమత్వాన్ని రక్షించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. చింతలపూడిలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మురళీకృష్ణ, సొసైటీ వద్ద సొసైటీ సీఈఓ ఎంవీఆర్‌ఎల్ బాలకృష్ణ, వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం వద్ద ఏడీఎం నాగకుమార్, నగర పంచాయతీ వద్ద కమిషనర్ ఎస్ రాంబాబు పతాకావిష్కరణ చేశారు.

- మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహనీయుల త్యాగఫలంతో సాధించుకున్న స్వరాజ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె అన్నారు. ఎంపీపీ బి.రాంబాబు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలు నాయక్, హఫీజున్నీసా బేగం పాల్గొన్నారు.



బుట్టాయగూడెం : దుద్దుకూరులో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు



బుట్టాయగూడెం : ఐటీడీఏలో జెండా వందనం చేస్తున్న పీఓ సూర్యతేజ



జంగారెడ్డిగూడెం : కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న జడ్జి కిషోర్ కుమార్



జంగారెడ్డిగూడెం : ఆర్డీఓ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న దృశ్యం



చింతలపూడి : జడ్జి కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జూనియర్ సివిల్ జడ్జి

ఘనంగా బాలరాజు జన్మదిన వేడుకలు

బుట్టాయగూడెం: పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు జన్మదిన వేడుకలు బుట్టాయగూడెం మండలం దుద్దుకూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలరాజుతోపాటు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త తెల్లం రాజ్యలక్ష్మికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపాయి. పార్టీ శ్రేణులు, అధికారులు ఏర్పాటు చేసిన భారీ కేకులను బాలరాజు కట్ చేశారు. దుద్దుకూరులో టీబీఆర్ యూత్ ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కనూరు, పోలవరం, టి.నర్సపురం, కొయ్యలగూడెం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు పాల్గొన్నారు. చింతలపూడికి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు ఎమ్మెల్యే బాలరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

- **కొయ్యలగూడెం:** ఎమ్మెల్యే బాలరాజు జన్మదిన వేడుకకు కొయ్యలగూడెం మండలం నుంచి భారీగా పార్టీ శ్రేణులు దిద్దుకూరు తరలివెళ్లాయి. బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులను గజమాలలతో సత్కరించాయి. అభిమానులు అందజేసిన విద్యాసామగ్రిని వారు విద్యార్థులకు అందజేశారు.
- **పోలవరం రూరల్:** దుద్దుకూరులో ఎమ్మెల్యే తెల్లం బాలరాజుకు ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.
- **టి.నరసాపురం:** దుద్దుకూరులో ఎమ్మెల్యే బాలరాజుకు పార్టీ మండల కన్వీనర్ శ్రీను రాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

సాంకేతిక విద్య అందించడమే లక్ష్యం

కామవరపుకోట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంతో పాటు, సాంకేతిక విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్య మని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. శుక్రవారం జీలకర్రగూ డెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసి, విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. సర్పంచ్ గోరీక దాసు, సొసైటీ చైర్మన్ పెదబాబు, పెద్దిరాజు సూరిబాబు, రంగబాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్ యడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జుజ్జవరపు తాతారావు చేతుల మీదుగా విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యారంగం అభివృద్ధికి కృషి

చింతలపూడి : విద్యారంగం అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నారని ఎంపీపీ రాంబాబు నాయక్ అన్నారు. రేచర్ల ఎంపీయూపీ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్ కె.శివరామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.